మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline
NAMASTE TELANGANA

సోమవారం MONDAY 29.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4
సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 325 ‖ వెల (Price) రూ.6.50

సూర్యోదయం: 5-51, సూర్యాస్తమయం: 6-36. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి ఉదయం 7-57 వరకు, తదుపరి షష్ఠి. నక్షత్రం: పూర్వాషాఢ తెల్లవారుజామున 4-42 వరకు. వర్జ్యం: పగలు 2-23 నుంచి పగలు 3-58 వరకు. రాహుకాలం: ఉదయం 7-26 నుంచి ఉదయం 9-01 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-37 నుంచి పగలు 1-28 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-10 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: రాత్రి 11-54 నుంచి రాత్రి 1-30 వరకు.






# మన గోదావరిని మోదీ ఎత్కపోతడట!

మన ప్రాణహిత నీళ్లు తమిళనాడుకు..

సాగర్ ప్రాజెక్టు కేఆర్‌ఎంబీకి ఇచ్చిండ్రు

రేవంత్ కుయ్ అనడు.. కయ్ అనడు

- కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ గుజరాత్‌కు ఎట్లపోయింది?
- మోదీకి 200 సీట్లు మించవు.. బీఆర్‌ఎస్, బీజేపీ మధ్యే ఫైట్
- రేవంత్‌రెడ్డికి తెలంగాణ చరిత్ర తెల్వదు.. భూగోళం తెల్వదు
- ఏరికోరి తెచ్చుకుంటే ఎగిరెగిరి తన్నినట్టుంది కాంగ్రెస్ పాలన
- చేసిన మోసానికి 3 నెలల్లో కడియం రాజకీయ సమాధే
- ఘన్‌పూర్‌లో మళ్లీ ఎన్నికలు.. రాజయ్యే ఎమ్మెల్యే: కేసీఆర్

› 2

- తెలంగాణ ఉద్యమం ఇంకా మిగిలే ఉన్నది

*ఉద్యమం ఇంకా అయిపోలే. తెలంగాణ పునర్నిర్మాణం ఇంకా మిగిలే ఉన్నది. రాష్ట్రాన్ని ఇంకా డెవలప్ చేసుకోవాలె. అభివృద్ధి అంటే ఎట్ల ఉంటదో వరంగల్‌లో 24 అంతస్థుల్లో ఆకాశమంత ఎత్తున కనబడుతున్న మల్టీస్పెషాలిటీ దవాఖాననే నిదర్శనం. అటువంటి ప్రగతిలో ముందుకు పోవాలె. బీఆర్‌ఎస్ గెలవాలె. 13వ తేదీ వరకు ఉత్సాహాన్ని కొనసాగించి పోరుగల్లు చైతన్యాన్ని చాటాలె.*

**-బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్**

## ఓరుగల్లు జన హారతి

అడుగడుగునా కేసీఆర్‌కు జన నీరాజనం

బస్సుయాత్రలో కలిసి నడిచిన జనం › 3

'సీఎం కేసీఆర్' అంటూ నినాద హోరు

---

ఆ పోలీస్ అభ్యర్థులు

## అన్‌ఫిట్?

కండ్లతో చూసి పనికిరారని రాసిచ్చిన వైద్యులు

రీ చెకప్‌కు కొందరిని అనుమతించని బోర్డు

కొన్ని జిల్లాలవారికి మూడో చెకప్‌కూ అనుమతి?

సీఎం సొంత జిల్లాలోనే ఎక్కువ మందికి నష్టం

కానిస్టేబుల్‌గా ఎంపికైనా తీరని నిరాశ › 3

- ఇది మిర్యాలగూడలో..



చొక్కా వేసుకుని ఉన్న ఓ యువతి సెక్యూరిటీని ఛేదించుకుని కేసీఆర్ బస్సు వద్దకు పరిగెత్తుకొచ్చింది. 'కేసీఆర్ సార్..' అని పిలుస్తూ అరచేతిని కిటికీ అద్దంపై ఉంచింది. అవతలివైపు కేసీఆర్ కూడా అద్దంపై అరచేతిని ఉంచారు. కరచాలనం చేసేదాక వద లని అభిమాని ఆప్యాయత అది.

- ఇది నాగర్‌కర్నూల్‌లో..



కేసీఆర్ నాగర్‌కర్నూల్ రోడ్‌షోలో కనిపించింది దృశ్యం. కేసీఆర్ ప్రసంగం వినేందుకు ఓ రైతు ఇలా చెట్టెక్కాడు. కేసీఆర్ రాక కోసం రాష్ట్ర రైతులు ఎంతో ఎదురు చూస్తున్నారనేందుకు, ఆయన ప్రతి మాటను చాలా ఆసక్తిగా వింటున్నా రనేందుకు ఇదో నిదర్శనం.

- ఇది జనగామలో..



జనగామ మార్కెట్లో ఓ మహిళా రైతును యూట్యూబ్ విలేకరి పలకరించాడు. వడ్లకొనుగోళ్ల కోసం ఎదురుచూసి విసిగిపోయిన ఆమె ఒక్కసారిగా విరుచుకుపడింది. కాంగ్రెస్ పాలనపై సగటు రైతు ఆవేదనను కడుపుమండిన భాషలో వెళ్లగక్కింది.

- ఇది గజ్వేల్‌లో..



గజ్వేల్ కూరగాయల మార్కెట్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కరపత్రం తీసు కుంటూ ఆవేదన వ్యక్తంచేసింది ఐలవ్వ. తెల్వక కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయినమని వాపోయింది. ఎన్నికలు మళ్లాపెడితే కేసీఆరే గెలుస్తడని చెప్పింది.

# కార్.. టాప్ గేర్!

- అనూహ్యంగా మారిన తెలంగాణ రాజకీయం
- కేసీఆర్ చతురతతో రాష్ట్రంలో మారిన సీన్
- మళ్లీ నంబర్-1గా దూసుకొచ్చిన బీఆర్‌ఎస్
- బీఆర్‌ఎస్ వర్సెస్‌గా మారిన ఎన్నికల క్షేత్రం
- వ్యూహాత్మక తప్పిదాలతో కాంగ్రెస్ చతికిల
- గ్యారెంటీలే గుదిబండలు.. శాపంగా కరువు
- అభ్యర్థుల ఎంపికలో నాయకత్వం తప్పిదాలు
- పలుచోట్ల మూడో స్థానానికి హస్తం పరిమితం
- బీఆర్‌ఎస్ వైపు మైనార్టీలు, దళితుల మొగ్గు
- ఎటూగాని పరిస్థితుల్లో బీజేపీ నాయకులు

నమస్తే తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 28: ఒక ముసలి రైతు కింద పడతానన్న భయమైనా లేకుండా ఎందుకు చెట్టెక్కి మరీ కేసీఆర్‌ను చూడాలను కుంటున్నడు? బస్సు కింద పడతానేమో అన్న జంకు లేకుండా ఒక మహిళ ఎందుకు కేసీఆర్ కర స్పర్శ కోసం గొంతు చినిగిపోయేలా అరుస్తూ వెంట బడింది? అమలైన, అమలు కాని హామీలను కూడా తప్పుబడుతూ మరో మహిళ ఎందుకు కాంగ్రెస్ పరిపాలనను, సీఎం రేవంత్‌రెడ్డిని బూతులు తిడుతూ విమర్శిస్తు న్నది? ఇప్పుడు ఎన్నికలు పెడితే కేసీఆరే వస్తడు అని ఐలవ్వ ఎందుకంటున్నది? రాష్ట్రంలో మారుతున్న రాజకీయానికి ఇవి నిదర్శనాలా? వాతావరణంలో వస్తున్న 'మార్పు'నకు ఇవి సూచికలా? రేపటి ఫలితాలకు ఇవి ఇవాళ్టి సంకే తాలా? అంటే అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి, అంతకు ముందు, తర్వాత జరిగిన దుష్ప్రచారం నేపథ్యంగా లోక్‌సభ ఎన్నికల ముంగిట నిలిచిన బీఆర్‌ఎస్‌లో కొంత నైరాశ్యం కనిపించింది. పార్టీ పోరాట పటిమ, విజయావ కాశాలపై రకరకాల అనుమానాలు అంచనాలు వ్యక్తమయ్యాయి. క్యాడర్ సైతం కొంత నిస్తేజా నికి గురైంది. కానీ గత వారం రోజులుగా జరి గిన పరిణామాలు ఈ సందేహాలను పటాపం చలు చేయడమే కాదు; బీఆర్‌ఎస్‌ను రాజకీ యంగా మళ్లీ అగ్రస్థానంలోకి తెచ్చి నిలబెట్టా యనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ముఖ్యంగా ఒక ప్రముఖ టీవీ చానల్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఇంటర్వ్యూ › 8వ పేజీలో

## తగ్గిన పోలింగ్

# కమలం కలవరం

- 2019 కంటే తగ్గిన పోలింగ్
- తొలిదశలో 4% మలిదశలో 6%
- బీజేపీ రాష్ట్రాల్లో ఇంకా తక్కువ
- మధురలోనూ అదే ట్రెండ్
- సీట్లు తగ్గుతాయేమోనని భయం
- ఈ 88 సీట్లలో 63 బీజేపీవే

**గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం తగ్గిన పోలింగ్**

| రాష్ట్రం | స్థానాలు | 2019 | ఇప్పుడు |
|---|---|---|---|
| ఉత్తరప్రదేశ్ | 8 | 62% | 54.85% |
| మహారాష్ట్ర | 8 | 63% | 59.6% |
| బీహార్ | 5 | 63% | 57% |
| రాజస్థాన్ | 13 | 68% | 64.0% |

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: సార్వత్రిక ఎన్నికల్లో తొలి దశ తేడా కొట్టడంతో మతపరమైన అంశాలను తెర మీదకు తెచ్చిన బీజేపీకి రెండో దశలోనూ అడియా సలే మిగిలాయా? పోలింగ్ శాతం తగ్గడం, ప్రత్యే కించి బీజేపీకి పట్టున్న రాష్ట్రాల్లో మరింత తగ్గడం కమలనాథులను కలవరపాటుకు గురి చేస్తున్నదా? 2019లో గెలిచిన సీట్లను నిలబెట్టుకోవడం కూడా ఆ పార్టీకి కష్టమేనా? అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. రెండో దశలో భాగంగా 13 రాష్ట్రాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరిగింది. ఈ 88 స్థానాల్లో గత ఎన్నికల్లో 63 చోట్ల ఎన్డీయే గెలిచింది. ఓటింగ్ సరళిని బట్టి చూస్తే ఈసారి బీజేపీకి ఈ స్థానాల్లో భారీగా కోత పడే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. 370 సీట్లు సొంతంగా సాధిస్తామని చెప్తున్న బీజేపీకి రెండో దశ మింగుడు పడకుండా › 7వ పేజీలో



## హైదరాబాద్‌పై యూటీ కుట్ర!

ఉమ్మడి రాజధాని గడువు తీరాక అమలు

పార్లమెంట్‌లో బీఆర్‌ఎస్ లేకుంటే తెలంగాణకు రాజధాని లేకుండా చేస్తరు

నదుల అనుసంధానం పేరిట ఎండబెడుతరు

బడేభాయ్, చోటాభాయ్‌తో రాష్ట్రానికి మోసం

పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం లేకుండా చేస్తరు: కేటీఆర్ › 5



› 5

## రేవంత్ బీజేపీలో చేరడం ఖాయం

తెలంగాణలో మా పార్టీని అడ్డుకున్నది కేసీఆరే

మమ్మల్ని ఆపడం కాంగ్రెస్‌తో అయ్యేపని కాదు

నిజామాబాద్ అభ్యర్థి అర్వింద్ వ్యాఖ్యలు

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 50 | 127 | 216 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 149 | 246 |

Conditions Apply.
Issued in the interest of consumers

